ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – **కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం – మారెం రెడ్డి వెంకట రెడ్డి, ఖైదీ నెంబర్.6566** – పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.742 **తేది:17.08.2021**

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.628, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:13.07.2021.
2. మారెం వెంకట రెడ్డి , ఖైదీ నెంబర్.6566, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం వారి యొక్క ధరఖాస్తును, శ్రీ.అన్నబత్తుని శివ కుమార్ , యం.ఎల్.ఎ, తెనాలి నియోజకవర్గం వారి ద్వార తేదీ:07.08.2021.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా జైలులో వుంచిన **మారెం రెడ్డి వెంకట రెడ్డి**, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.628, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:13.07.2021** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరి కొంత కాలం అనగా **27.08.2021 నుండి 10.09.2021** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్యులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రతికూల నివేదిక లేకుండా వుండడం తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, గుంటూరు రూరల్ జిల్లా వారిని** ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

గుడి విజయ కుమార్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(I/c)

ఈ క్రింది వారికి :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, గుంటూరు రూరల్ జిల్లా.

జిల్లా ప్రొబేషను అధికారి, గుంటూరు జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబి తోట, దుర్గాపురం,
విజయవాడ , కృష్ణా జిల్లా. ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : మారెం రెడ్డి వెంకట రెడ్డి,S/o వెంకట సుబ్బా రెడ్డి, ఖైదీ నెంబర్.6566
హౌస్.నెంబర్.3/225-3-1, వైశ్య బ్యాంకు దగ్గర, ముప్పాళ్ళ గ్రామము మరియు మండలం, గుంటూరు జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి